

పోలీసులకు సూచనలిస్తున్న ఎస్పీ రితిరాజ్



ఏర్పాట్లపై అధికారులను ఆరా తీస్తున్న కలెక్టర్ క్రాంతి





తూర్పు దౌదర్‌పల్లిలోని మోడల్ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది







# సాఫీగా పంపిణీ

- విధుల్లో నాలుగువేల మంది అధికారులు, సిబ్బంది
- బందోబస్తు నడుమ అన్ని పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు, సామగ్రి తరలింపు
- ఓటుహక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి
- గద్వాల నియోజకవర్గంలో 303, అలంపూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు..
- జిల్లా వ్యాప్తంగా 135 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల గుర్తింపు
- కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, నవంబర్ 29 : గురువారం జరిగే సాధారణ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. 303 పోలింగ్ కేంద్రాలకు 34 రూట్లలో ఈవీఎంలు, పోలింగ్ సామగ్రిని సెక్టోరియల్ అధికారులు, మైక్రోఅబ్జర్వర్లతో తరలించినట్లు చెప్పారు. పోలింగ్ అధికారులు వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, పోలింగ్ సామగ్రి చెక్ చేసుకోవాలని సిబ్బదికి ఆదేశించారు. కంట్రోల్ యూనిట్ ఆన్ చేసి అభ్యర్థుల లిస్ట్ కరెక్ట్‌గా ఉందా లేదా చెక్ చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం 4వేలమంది అధికారులు, సిబ్బందిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అలంపూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలకు సరిపడా ఈవీఎంలు, సామగ్రి పంపిణీ చేశామన్నారు. 30న ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు జరిగే పోలింగ్‌లో ప్రతిఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్ ఎపిక్ కార్డు అందని పక్షంలో 12రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి పోలింగ్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ముగ్గురు అధికారులతోపాటు ఆపరేటర్లు ఉంటారని, ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్‌శాతం తెలియజేస్తారని చెప్పారు. గద్వాల నియోజకవర్గంలో 67, అలంపూర్ నియోజకవర్గంలో 68 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు గుర్తించామన్నారు. అందుకోసం 144మంది మైక్రోఅబ్జర్వర్‌లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. బందోబస్తే మధ్య అన్ని పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు, సామగ్రిని తరలించినట్లు వివరించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, శ్రీనివాసులున్నారు.

**అలంపూర్ మార్కెట్ యార్డులో..**

అలంపూర్, నవంబర్ 29 : అలంపూర్ నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారులు, పీవో, ఏపీవోలకు రూట్‌ల వారీగా సీయూ, బీయూ, వీవీప్యాట్ల పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. మార్కెట్ యార్డులో ఈవీఎం బాక్సులు, వీవీప్యాట్ల పంపిణీ కేంద్రంలో రూట్‌నం 10, 30 సెక్టోరియల్ అధికారులకు ఇచ్చిన కిట్లపై ఆరా తీశారు. అనంతరం ఆర్‌వో చంద్రకళతో కలిసి సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన భోజనశాలను పరిశీలించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ రవి, అలంపూర్ ఎస్సైలు ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, ఎస్‌డీ సీ సుబ్రమణ్యం, డీఏవో మదన్‌మోహన్‌గౌడ్, ఎన్నికల డీటీ వేణుగోపాల్‌రెడ్డి, అలంపూర్ తాసీల్దార్ మంజుల, డీపీఆర్వో చెన్నమ్మ, ఉండవెల్లి తాసీల్దార్ వెంకటరావు తదితరులున్నారు.



సామగ్రిని సమకూర్చుకుంటున్న పోలింగ్ సిబ్బంది





బస్సులో పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న సిబ్బంది



అయిజ: ఉత్తనూర్‌లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం

# ప్రత్యేక ఆకర్షణగా..

- మోడల్‌గా ఉత్తనూర్, ఎక్లాస్‌పురం పోలింగ్ కేంద్రాలు
- సీసీ కెమెరాలు, ప్రత్యేక బలగాల ఆధ్వర్యంలో పహారా

అయిజ, నవంబర్ 29 : మండలంలోని ఉత్తనూర్, ఎక్లాస్‌పురం గ్రామాల్లో రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో ప్రత్యేక వసతులను కల్పించారు. ఉత్తనూర్‌లోని 91 పోలింగ్ స్టేషన్‌లో మొత్తం 685మందికిగానూ పురుషులు 334, స్త్రీలు 352మంది, ఎక్లాస్‌పురం 61వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 863మందికిగానూ పురుషులు 424, స్త్రీలు 439 మంది ఉన్నారు. ఈ కేంద్రాల్లో సిబ్బంది, ఓటర్లకు అవసరమైన వసతులను కల్పించారు. సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్, ప్రత్యేక బలగాలను నియమించారు.



పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం చేసిన ఈవీఎం, వీవీప్యాట్లు



ఈవీఎం, వీవీప్యాట్‌తో పోలింగ్ కేంద్రానికి తరలుతున్న సిబ్బంది